TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 213 | ఆదివారం 26-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# ప్రధాన్ రాజీనామా..

## గతంలోనూ రాజీనామా చేసిన మంత్రులు వీరే.!



- 2017: సురేశ్ ప్రభు నైతిక బాధ్యతతో రాజీనామా.
- 2008: ముంబయి దాడుల తర్వాత శివరాజ్ పాటిల్ వైదొలిగారు.
- 2000: మమతా బెనర్జీ రాజీనామా సమర్పించారు.
- 1999: గైసల్ ప్రమాదం తర్వాత నీతీశ్ కుమార్ రాజీనామా.
- 1993: విమాన ప్రమాదం తర్వాత మాధవరావు సింధియా రాజీనామా.
- 1962: చైనా యుద్ధం తర్వాత వీకే కృష్ణమేనన్ రాజీనామా.
- 1958: ముంద్రా కుంభకోణంతో టి.టి. కృష్ణమాచారి వైదొలిగారు.
- 1956: అరియాలూర్ ప్రమాదం తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా.
- 2018: ఆరోపణలతో ఎంజే అక్బర్ పదవికి రాజీనామా.

2లో

# చర్చలు సఫలం..

## ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన



దిల్లీ: నీట్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

## శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయమే భవిష్యత్‌కు మార్గం



- గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- వ్యవసాయ రంగ సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయం అవసరం
- ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 58వ వార్షిక స్నాతకోత్సవం
- సహజ వనరుల నిర్వహణ, సుస్థిర వ్యవసాయ విధానాల అభివృద్ధే దేశానికి మార్గదర్శకం
- పత్తి శాస్త్రవేత్త కె. రవీంద్రనాథ్‌కు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం
- 2047 నాటికి రాష్ట్రాన్ని 100 శాతం సహజ వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు చేసి సమాజానికి సేవ చేయాలి

2లో




## ఆగస్టు 1న 'భోగాపురం విమానాశ్రయం' ప్రారంభం

- ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా నేటి నుంచి వారం రోజుల పాటు వేడుకలు
- అన్ని జిల్లాల్లో ప్రచార కార్యక్రమాలు, డిజిటల్ స్క్రీన్లు, డ్రోన్ షోలు
- విద్యార్థులకు పోటీలు, విజేతలకు ప్రధాని సభలో వీఐపీ సీటింగ్
- విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించిన నూతన విమానాశ్రయం
- గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన, ఐటీ కెరీర్ ఎక్స్‌పో ఏర్పాట్లు

2లో

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

## అప్పుడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి




- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్

చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. పేజి 2లో ▶

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి




రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , పేజి 2లో ▶



## ఖరీఫ్-2024 పంటల బీమా నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

- రూ.1,900 కోట్ల ప్రీమియం బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని హామీ
- రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ కానున్న బీమా పరిహారం నిధులు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి, జూలై 25 :**
గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 1,900 కోట్ల పంటల బీమా ప్రీమియాన్ని విడతలవారీగా చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఖరీఫ్-2024 పంటల బీమా బకాయిలను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించడంతో కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. పేజి 2లో ▶

## ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యం: బండి సంజయ్

హైదరాబాద్: 'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. " ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం,



2లో

## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం: పవన్



అమరావతి: ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. స్మగ్లింగ్‌ను అడ్డుకునేందుకు కఠినమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సీడ్‌బాల్స్ పంపిణీపై అటవీశాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వెయ్యి ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్ విసురుతామన్నారు.

2లో

TGTEL/25/A0827 ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక

26-07-2026

# సంపాదకీయం

## ఈ కుట్ర సిద్ధాంతాలకు కాలం చెల్లింది!

ఢిల్లీ అధికార కారిడార్లలో కుట్ర సిద్ధాంతాలు నిరంతరం వినిపిస్తూనే ఉంటాయి. నేటి రాజకీయ భారతంలో అవి గుసగుసల కంటే బిగ్గరగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు అవి రాజకీయ ఆయుధాలుగా పరిణమించాయి. దేశ రాజధానిని కుదిపేసిన విద్యార్థుల నిరసనలతో సంబంధమున్న సోనమ్ వాంగ్‌చుక్, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) సభ్యులు తాజా కుట్ర సిద్ధాంతాలకు లక్ష్యాలుగా ఉన్నారు. ప్రశ్నపత్రాల లీక్‌లు, తగ్గిపోతున్న ఉద్యోగావకాశాలు, నియామకాల్లో జాప్యాలపై లక్షలాది యువ భారతీయులు ఎందుకంతగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారో అర్థం చేసుకోకుండా, వారి ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నవారి ఉద్దేశాలను ప్రశ్నించేందుకే రాజకీయ పార్టీలు ప్రాధాన్యమిస్తున్నాయి.

వాంగ్‌చుక్, సీజేపీలు మోదీ ప్రభుత్వ 'రహస్య రాజ్య వ్యవస్థ' (డీప్ స్టేట్)లో భాగమే అని కాంగ్రెస్ శ్రేణుల్లో బాగా ప్రచారంలో ఉన్న ఒక సిద్ధాంతం చెబుతోంది. 'నీట్' పరీక్షల గందరగోళంపై ప్రజ్వరిల్లిన ఆందోళనల నుంచి రాజకీయలబ్ధి పొందకుండా కాంగ్రెస్‌ను నివారించేందుకే వాంగ్‌చుక్, సీజేపీని మోదీ సర్కార్ 'డీప్ స్టేట్' రంగంలోకి దించిందనేది ఆ సిద్ధాంత సారాంశం. ఇదొక అసాధారణ వాదన. దీనికి సాక్ష్యాధారాలు ఏవీ లేవు. అయితే వాస్తవాల కంటే అనుమానాలే మహా వేగంగా విస్తరిల్లి, వర్ధిల్లే వర్తమాన యుగంలో కుట్ర సిద్ధాంతాల శీఘ్రగతిన బాగా ప్రభావదాయక మవుతున్నాయి.

లద్దాఖ్‌కు మరింత స్వతంత్ర ప్రతిపత్తి నివ్వాలని డిమాండ్ చేస్తూ ఆ హిమాలయ ప్రాంతవాసులు ఏడాది క్రితం నిర్వహించిన ఆందోళనలో హింసాత్మక ఘటనలు సంభవించాయి. వాటికి సోనమ్ వాంగ్‌చుక్ బాధ్యుడు అనే ఆరోపణతో ఆయనను జాతీయ భద్రతా చట్టం కింద అరెస్ట్ చేశారు. ఆరు నెలలపాటు జైలు నిర్బంధంలో ఉన్న తరువాత విడుదల చేశారు. అరెస్ట్ చేయడానికి కారణాలు ఏమిటో ప్రభుత్వం చెప్పనే లేదు. వాంగ్‌చుక్ జైలులో ఉన్న సమయంలో బీజేపీ సామాజిక మాధ్యమాలలో ఆయనను విదేశీ నిధులు పొందుతున్న 'జాతి వ్యతిరేకి'గా చిత్రించారు. 'చైనా ఏజెంట్' అని కూడా ఆరోపించారు. తమ రాజకీయ కథనాలను సమర్థించుకోవడానికై వాంగ్‌చుక్ ఉపన్యాసాల నుంచి ఎంపిక చేసిన మాటలను ఉల్లేఖించారు.

ఇప్పుడు అదే వ్యక్తిని ఇంటెలిజెన్స్ బ్యూరో చేతుల్లో కీలుబొమ్మ అని కాంగ్రెస్ శ్రేణులు నిందిస్తున్నాయి. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటం, రాహుల్‌గాంధీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వాంగ్‌చుక్‌ను ఉపయోగించుకుంటున్నారని ప్రధాన ప్రతిపక్షం ఆరోపిస్తోంది. 'చైనా ఏజెంట్'గా ఆరోపణలకు గురైన వ్యక్తి భారత ప్రభుత్వ ఏజెంట్‌గా ఎలా పరిణమించాడు? తమ నీడను చూసి జడుసుకునే రాజకీయవాదుల భయానుమానాలలోని అసంబద్ధతను వాంగ్‌చుక్‌పై ఈ నిందలు బహిర్గతం చేస్తున్నాయి.వాంగ్‌చుక్ నాకు రెండు దశాబ్దాలుగా తెలుసు. విద్యారంగం, పర్యావరణ పరిరక్షణలో ప్రశస్త కృషికి గాను 2008లో సీఎన్ఎన్--ఐబీఎన్ వార్తా సంస్థ వాంగ్‌చుక్‌ను 'రియల్ హీరో'గా గౌరవించి సత్కరించిన సందర్భంలో నేను ఆయనను మొదటిసారి కలుసుకున్నాను. ఆనాటి సభలో నటుడు ఆమిర్‌ఖాన్ కూడా ఉన్నారు. ఆ తరువాత ఆయన నటించిన 'త్రీ ఇడియట్స్' సినిమా వాంగ్‌చుక్ జీవితం నుంచి స్ఫూర్తి పొందినట్టుగా ప్రచారం జరిగింది. విద్యారంగంలో మౌలిక మార్పులకు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తికి,

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

మొదటిపేజీ తరువాయి

40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం: పవన్

మొదటిపేజీ తరువాయి

అటవీ విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను ఏ విధంగా అరికడుతున్నదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని తెలిపారు. కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై అధికారులతో మాట్లాడారు. ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతోపాటు వారికి సహకరిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్‌కు తెలియజేశారు.

## ఆగస్టు 1న 'భోగాపురం విమానాశ్రయం' ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 25 :**

**ఆగస్టు 1న ప్రధాని ప్రారంభం**

విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న భారత ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" థీమ్‌తో నేటి నుంచి ఆగస్టు 1 వరకు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు.

**కౌంట్‌డౌన్ స్క్రీన్లు, పోటీలు**

ఉత్తరాంధ్రలోని ముఖ్య కేంద్రాల్లో కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రధాని సభలో వీఐపీ సీటింగ్ కేటాయిస్తారు. ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, జీసీసీ ఆధ్వర్యంలో అరకు కాఫీ, పసుపు ఉత్పత్తుల ప్రదర్శనలు ఉంటాయి. మహిళలకు రంగోలీ, క్రీడా పోటీలు, జులై 31న విశాఖలో 5కే మారథాన్, భారీ డ్రోన్ షో నిర్వహించనున్నారు.

**జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు**

జిల్లాల వారీగా జులై 25న విజయనగరంలో ప్రచార ప్రారంభం, 26న శ్రీకాకుళంలో పారిశ్రామిక సదస్సు, 28న పార్వతీపురం మన్యంలో ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, 29న అల్లూరి జిల్లాలో కాఫీ రైతుల సదస్సు, 30న అనకాపల్లిలో ఎన్నారైల కలయిక, 31న విశాఖలో ఐటీ కెరీర్ ఎక్స్‌పో జరగనున్నాయి. జులై 31న ప్రభుత్వ కార్యాలయాల అలంకరణ ఉంటుంది. ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని విశ్వనాథన్ కోరారు.

## శాస్త్రీయ పరిశోధనలు, సహజ వ్యవసాయమే భవిష్యత్‌కు మార్గం

మొదటిపేజీ తరువాయి

**బాపట్ల, జూలై 25 :**

వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రీయ పరిశోధనలు, సుస్థిర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయం అత్యంత అవసరమని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. బాపట్లలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 58వ వార్షిక స్నాతకోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ఆరు దశాబ్దాలుగా విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్య, పరిశోధనలు, విస్తరణ సేవల ద్వారా రైతు సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన ఐసీఏఆర్ డైరెక్టర్ చి. శ్రీనివాసరావును అభినందించారు. పత్తి సాగు అభివృద్ధికి సేవలు అందించిన పదవీ విరమణ పొందిన పత్తి శాస్త్రవేత్త కె. రవీంద్రనాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.

**సుస్థిర వ్యవసాయ ప్రాముఖ్యత**

వ్యవసాయం కేవలం ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాదని, దేశ సంస్కృతి, ఆహార భద్రత, సమాజ శ్రేయస్సుకు పునాదిగా నిలుస్తుందని గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం వర్షాభావం, అతివృష్టి, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత, నేల సార నష్టం వంటి సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేల ఆరోగ్యం, నీటి వినియోగ సామర్థ్యం, సహజ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**సహజ వ్యవసాయం -- లక్ష్యాలు**

కరువును తట్టుకునే పంటలు, భూగర్భ జలాల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ద్వారా రాష్ట్రం సహజ వ్యవసాయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 100 శాతం సహజ వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందించారు. నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, రైతులకు శాస్త్రీయ సేవలందించడంలో విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని ప్రశంసించారు.


**యువతకు పిలుపు**

విద్య అనేది జ్ఞానంతో పాటు బాధ్యతను కూడా అందిస్తుందని పట్టభద్రులకు సూచించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. విజయం తర్వాత కృషిని ఆపవద్దు, అపజయం తర్వాత ప్రయత్నాన్ని మానవద్దన్న అబ్దుల్ కలాం సందేశాన్ని, వ్యవసాయం ఒక జీవన విధానమన్న ఎం.ఎస్. స్వామినాథన్ మాటలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో 50 మందికి డాక్టరేట్, 240 మందికి పీజీ, 1385 మందికి డిగ్రీ పట్టాలు అందజేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ సంచాలకులు చి. శ్రీనివాసరావు, వర్సిటీ వైస్ చాన్సలర్ పి.వి. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి, ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి



మొదటిపేజీ తరువాయి

చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరపున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

## చర్చలు సఫలం..

### ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. "నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించింది"అని తెలిపారు.

**కేసులు ఎత్తేస్తాం: జేపీ నడ్డా**

నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. " విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం" అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు.

## ప్రధాన్ రాజీనామా..

### గతంలోనూ రాజీనామా చేసిన మంత్రులు వీరే.!

మొదటిపేజీ తరువాయి

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు వెల్లువెత్తడంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ (ఐఋఝతీఎవఅఙతీఝ ౚౌఝఎఝఋఅ) రాజీనామా చేశారు. యువత ఆకాంక్షలను గౌరవిస్తూ తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే, వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ పదవులకు రాజీనామా చేయడం ఇదే తొలిసారి కాదు. ప్రమాదాలు, కుంభకోణాల వంటి ఘటనలకు బాధ్యత వహిస్తూ గతంలో పలువురు కేంద్రమంత్రులు కుర్చీ దిగాల్సి వచ్చింది. వారెవరో ఓసారి చూద్దాం..

**2026: ధర్మేంద్ర ప్రధాన్ (విద్యాశాఖ మంత్రి)**

దేశంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీక్ ఆరోపణలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే కాక్రోచ్ జనతా పార్టీ, ఉద్యమ కారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆందోళనలు ఉద్ధృతమయ్యాయి. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వీరు ప్రధానంగా డిమాండ్ చేయడంతో శనివారం (జులై 25) ఆయన రాజీనామా చేశారు.

**2017: సురేశ్ ప్రభు (రైల్వే మంత్రి)**

ప్రధాని మోదీ తొలి దఫా హయాంలో సురేశ్ ప్రభు రైల్వే మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో వరుసగా రైలు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రభు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా సమర్పించారు. అయితే, ఆయన రాజీనామాను నాడు తిరస్కరించారు. కానీ, ఆ తర్వాత కొన్ని రోజులకే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రైల్వే శాఖను పీయూష్ గోయల్‌కు అప్పగించారు.

**2008: శివరాజ్ పాటిల్ (హోం మంత్రి)**

కేంద్రంలో యూపీఏ తొలి దఫా హయాంలో శివరాజ్ పాటిల్ కేంద్ర హోం శాఖ మంత్రిగా పనిచేశారు. వారు అధికారంలో ఉన్న సమయంలోనే ముంబయిలో భీకర ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడికి భద్రతా లోపాలే కారణమని భావించిన పాటిల్.. నైతిక బాధ్యతగా పదవి నుంచి దిగిపోయారు.

**2000: మమతా బెనర్జీ (రైల్వే మంత్రి)**

వరుస రైలు ప్రమాద ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ 2000 సంవత్సరంలో నాటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ రాజీనామా సమర్పించారు. అయితే, ఆమె రాజీనామాను నాటి ప్రధాని వాజ్‌పేయీ తిరస్కరించారు.

**1999: నీతీశ్ కుమార్ (రైల్వే మంత్రి)**

వాజ్‌పేయీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో నీతీశ్ కుమార్ రైల్వే మంత్రిగా పనిచేశారు. 1999లో పశ్చిమ బెంగాల్‌లోని గైసల్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 290 మందికి పైగా మరణించారు. ఈ దుర్ఘటనకు బాధ్యత వహిస్తూ ఆయన రైల్వే మంత్రి పదవి నుంచి వైదొలిగారు.

1993: మాధవరావు సింధియా (పౌర విమానయాన శాఖ మంత్రి)

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక విమానం ప్రమాదానికి గురైన వెంటనే, ఆయన నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా లేఖను సమర్పించారు.

**1962: వీకే కృష్ణమేనన్ (రక్షణ మంత్రి)**

1962లో జరిగిన భారత్ - చైనా యుద్ధం జరిగింది. అనంతరం నైతిక బాధ్యత వహిస్తూ వీకే కృష్ణ మేనన్ తన పదవికి రాజీనామా చేశారు.

**1958: టి.టి. కృష్ణమాచారి (ఆర్థిక మంత్రి)**

దేశంలో ముంద్రా కుంభకోణం చోటుచేసుకున్న సమయంలో టి.టి కృష్ణమాచారి ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కోల్‌కతా చెందిన హరిదాస్ ముంద్రా అనే వ్యక్తి కంపెనీ షేర్లను కొనేందుకు ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసీ నిధులను దారిమళ్లించారు. రూ1.26కోట్లు పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీ నష్టం చవిచూసింది. దీనిపై అవినీతి ఆరోపణలు రావడంతో కృష్ణమాచారి ఆర్థిక మంత్రి పదవికి రాజీనామా చేశారు.

**1956: లాల్ బహదూర్ శాస్త్రి (రైల్వే మంత్రి):**

లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో తమిళనాడులోని అరియాలూర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 140 మందికి పైగా మరణించారు. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారు.

ఇదిలా ఉండగా.. మోదీ తొలి దఫా హయాంలోనే 2018లో నాటి విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా ఉన్న ఎంజే అక్బర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

## ఖరీఫ్-2024 పంటల బీమా నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

**నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ**

కేంద్రం నుంచి ఖరీఫ్-2024 పంటల బీమా నిధులు విడుదలైన వెంటనే అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ సమస్యలను పరిష్కరిస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా పనిచేస్తోందన్నారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**- స్వీయారక్షణార్థం కాలనిలలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.**
**- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**
**- సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు,03 లీటర్ల మద్యం స్వాధీనం.**
**- సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.**





రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 25 ప్రజా దివాస్
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు,అనే వివరాలను సేకరించి, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (ావఅంవ శీట ావఎఃబతీఃఅ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ గారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి.





**- విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 25 ప్రజా దివాస్
క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ కి జిల్లా ఎస్పీ గారు హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కనీసం అరగంట నడక చేయడం, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్పీ గారు సూచించారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని,సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేవచ్చాన్నారు.ఈపరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆర్.ఐ లు మధుకర్, సురేష్,రమేష్,ఆర్.ఎస్.ఐ లు రాజు,శ్రవణ్ యాదవ్, దిలీప్, సాయి కిరణ్, ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది,హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణ కార్యక్రమము

ప్రజాదివాస్
ములకలపల్లి మండలం లోని మూకమామిడి గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగశీగా ప్రకృతి వ్యవసాయం పై ముకమామిడి పంచాయతీ ఆఫ?స్ నందు రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాట్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవికుమార్. మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ముందుకు వచ్చిన రైతులు మూడు సంవత్సరాలు పాటు ఒకో రైతు ఎకరం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యతతో కూడిన పంట ఉత్పత్తులను సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు మాట్లాడుతూ మట్టి సమూనాలు ఎలా సేకరించలో వివరించారు మరియు అందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. కేవీకే కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ ఎలినేనో ప్రభావం వల్ల వర్షాలు తక్కువ గా పడతాయి అని దీనికి అనుగుణంగా తక్కువ పంట కాలం మరియు తక్కువ నీటిని వాడుకునే పంటలైన కంది, పెసర, మినుములు



సాగు చేయాలి అని సూచిశీచారు..ఏఈవో రాహుల్ మాట్లాడుతూ ప్రతీ రైతు రైతుభీమా రెన్యువల్ కోసం వారి పట్టా భూమి, రైతు అద్ధార్ కార్డు మరియు నామినీ ఆధార్ కార్డు కాపీ ని నామినేషన్ ఫార్మ్ తో ఇవ్వాలని కోరారు... సర్పంచ్ కోర్స ఆదిలలక్ష్మి మాట్లాడుతూ రైతులు అందరు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపించాలి మరియు ప్రభుత్వ పథకాలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు .ఈ శిక్షణ కార్యక్రమునకు మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలలక్ష్మి,అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్ ,మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు ,కేవీకే కోఆర్డినేటర్ భరత్ , ఏఈవోలు రాహుల్, రమేష మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తర్వాత అధికారులు పత్తి, మొక్కజొన్న మరియు ఆయిలపామ్ పంటలను పరిశీలించారు. పంటలలో వచ్చు పురుగు తెగులకు సంబందించిన సస్య రక్షణ చర్యలను రైతులకి వివరించారు.

# అమీన్పూర్ లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**- అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి..**





ప్రజాదివాస్
కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎస్ఐఆర్ ( ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ) లో అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలు సమర్పించి పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీలో చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శనివారం ఉదయం ఆయన స్వయంగా పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. సాఫ్ట్ వేర్, ఫార్మా ఉద్యోగులు అధికంగా నివసించే గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, కాలనీలలోఎస్ఐఆర్ ప్రక్రియపై మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జులై 25 వ తేదీ వరకు 59 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని.. మరో 20 శాతం వరకు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార వాహనాలు, సోషల్ మీడియా ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మహాదేవ రెడ్డి, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, చంద్రశేఖర్, దాసు, జగదీష్, అధికారులు మనోహర్, నరసింహ, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుచేనేత సహకార సంఘం బాధ్యతల స్వీకరణ



ప్రజాదివాస్
ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘం పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవం జరిగింది. శుక్రవారం పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ వద్దగల పట్టుచేనేత సహకార సంఘ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఈరోజు అత్యంత వైభవంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. సంఘం పర్సనల్ ఇన్‌చార్జ్ పోహార్ మన్మోహన్ మరియు కార్యదర్శి కర్తన్ గణేశ్యాం, మాజీ డైరెక్టర్ డమాంకర్ దశరథ్ సమక్షంలో వారు గత రికార్డులను, బాధ్యతలను స్వీకరించి, సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం యొక్క నగదు నిల్వలు, బ్యాంక్ పాస్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్ లను సరిచూసుకున్నారు. పదవి బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక సహకార శాఖ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బొచ్కర్ గంగా మోహన్ చక్రు మాట్లాడుతూ...పట్టు చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, పట్టు వస్త్రాల సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి చేనేత కుటుంబానికి అందేలా కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బొచ్కర్ వందన లక్ష్మీనారాయణ, క్యాషియర్ బదాం రాజ్ కుమార్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, బచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, పడాల్ గణేష్, పోహార్ శైలేష్, ఖాందేష్ సత్యనారాయణ మరియు చేనేత కార్మికులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శిథిలావస్థకు చేరుకున్న పంచాయతీ భవనాలు.. ప్రజల్లో ఆందోళన..


ప్రజాదివాస్

బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని కొయ్యగుట్ట గ్రామపంచాయతీ భవనం పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో అక్కడికి వచ్చే ప్రజలు, సిబ్బంది ప్రాణభయంతో పనులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ప్రజలు వస్తుంటారు. అయితే భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో లోపలికి వెళ్లడానికి కూడా వెనుకాడుతున్నారు. వర్షాకాలం కావడంతో భవనం మరింత బలహీనపడిందని గ్రామస్థులు చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయం గ్రామ పాలనకు కేంద్రబిందువుగా ఉండగా, ఇలాంటి శిథిల భవనంలో సేవలు అందించడం ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగే ముందు సంబంధిత అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించి, తక్షణమే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



# డ్రైనేజీలో తాగునీటి పైపులైన్‌లు కలుషిత నీటి ముప్పుపై ప్రజల ఆందోళన..

ప్రజాదివాస్




కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ మార్గాల్లోనే తాగునీటి పైపులైన్‌లు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కోటగల్లి సహా మరికొన్ని ప్రాంతాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉందని వారు తెలిపారు. డ్రైనేజీ కాలువల మధ్యలోనే పైపులు ఉండటంతో ప్రజలు కలుషిత నీరు సరఫరా అవుతుందేమోనన్న భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా పలు చోట్ల తాగునీటి పైపులైన్‌లు లీకేజీకి గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పైపులైన్‌లలో ఒత్తిడి తగ్గిన సమయంలో డ్రైనేజీ నీరు పైపుల్లోకి చేరే అవకాశం ఉందని, దీంతో ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు వంటి వర్గాలకు కలుషిత నీటి వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు సోకే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీ మార్గాల్లో ఉన్న తాగునీటి పైపులైన్‌లను వెంటనే సురక్షిత ప్రాంతాలకు మార్చాలని, లీకేజీలను తక్షణమే మరమ్మతు చేయాలని, తాగునీటి నాణ్యతను పరీక్షించి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని స్థానికులు మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా పాలనలో డామ్మీ సర్టిఫికెట్స్ తహసిల్దార్ సంతకం లేకుండానే అప్లై

ప్రజాదివాస్

ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల్ .... సాయిపేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం లో ప్రజా పాలకులు, ప్రభుత్వ ఉద్యోగులు కుమ్మక్కాయ్ వాళ్లదే రాజ్యం గా, సామాన్య ప్రజలకు ఒక్కలాగా, వాళ్ళ ప్రభుత్వం లో ఉన్నవారికి ఒక్కలాగా, వ్యవరిస్తున్న తీరు తహసిల్దార్ సంతకం, ఆర్ ఐ సంతకం లేకున్నా సర్టిఫికెట్ అప్రూవల్ ఇవ్వడం, అన్ని ప్రూఫ్స్ ఉన్న సర్టిఫికెట్ ఆపండి అని చెప్పడం, అదే అప్లికేషన్ పార్టీలతో సంబంధం లేకుండా అప్లై చేసినవారిని తాహసిల్దార్ సంతకం ఉంటేనే సర్టిఫికెట్ ఇస్తాము, లేదంటే ఇవ్వము అని చెప్పడం, ఇది ప్రజా పాలకుల పని తీరు .. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులకే అంగన్వాడి టీచర్ గా అప్లికేషన్ అర్హత ఉండాలని వాళ్ల ఉద్దేశంతో మిగతా అప్లికేషన్స్ ఆపేయడం జరిగింది ....




# వికలాంగులపై దాడి అమానుషం దోషులను కఠినంగా శిక్షించాలి!

**- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి ఐఎన్డిఐఎ వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు డిమాండ్...**

ప్రజాదివాస్

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం, నాచినపల్లి గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడైన ముస్కుల సాంబరెడ్డి పై ఆయన సొంత తమ్ముని కుమారుడే అత్యంత క్రూరంగా దాడి చేసి హత్య చేయడం దిగ్భ్రాంతికరమని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పి ఆర్డి ఐఎన్డిఐఎ) వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షణగా ఉండాల్సిన కుటుంబ సభ్యులే ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం సమాజం తలదించుకోవాల్సిన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు సమాజంలో మరియు ఇంట్లో భద్రత కరువవుతుందనడానికి ఈ సంఘటన నిదర్శనమని పేర్కొన్నారు.

## ఎన్పిఆర్డి ఐఎన్డిఐఎ ప్రధాన డిమాండ్లు

కఠినమైన చట్టాల అమలు: బాధితుడు మానసిక వైకల్యం కలిగిన వ్యక్తి అయినందున, నిందితుడిపై సాధారణ హత్య కేసే కాకుండా, వికలాంగుల హక్కుల చట్టం - 2016 (ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్, 2016) ప్రకారం కూడా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. త్వరితగతిన విచారణ: ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, బాధితుడి కుటుంబానికి త్వరితగతిన న్యాయం చేయాలి. భద్రత మరియు రక్షణ: నిస్సహాయ స్థితిలో ఉన్న మానసిక మరియు శారీరక వికలాంగులకు ప్రత్యేక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. చట్టపరమైన పరిణామాలు: వికలాంగులపై జరిగే ఎలాంటి దాడిని లేదా వేధింపులను సహించేది లేదని, భవిష్యత్తులో ఇలాంటి దాడులకు పాల్పడే వారికి భయం కలిగేలా చట్టపరమైన చర్యలు ఉండాలి. వికలాంగులు సమాజంలో అత్యంత బాధితులు. వారిపై దాడులు చేయడం హేయమైన చర్య. ముస్కుల సాంబరెడ్డి హత్య కేసులో పోలీసులు వేగంగా స్పందించి, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చూడకపోతే ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం. అడ్డ రాజు (వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎన్పిఆర్డి ఐఎన్డిఐఎ) వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం (ఆర్పిడబ్ల్యూడి యాక్ట్ 2016) ఏం




చెబుతోందిచట్టంలోని సెక్షన్ 92 ప్రకారం, వికలాంగులపై దాడులు చేయడం, హింసించడం, మానసికంగా లేదా శారీరకంగా వేధించడం తీవ్రమైన నేరం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి 6 నెలల నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయి. సమాజంలో వికలాంగులకు రక్షణ కల్పించడం వారి హక్కులను కాపాడడం అందరి బాధ్యత. ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిపై చట్టం తన పూర్తి ప్రాభవాన్ని చూపాలని ఎన్పిఆర్డి ఐఎన్డిఐఎ డిమాండ్ చేస్తోంది.

# నర్సంపేట మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాదివాస్

నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, హాస్టల్, వంటశాల, ఆస్పత్రి వార్డులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కళాశాల, ఆస్పత్రిలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు బీఎస్సీ నర్సింగ్ కళాశాల, జీఎంసి , నర్సింగ్ కళాశాల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే







రోగుల అటెండెన్స్ కోసం వెయిటింగ్ షెడ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, విద్యా ప్రమాణాలు, హాస్టల్, భోజన వసతులు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, అత్యంత త్వరలో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. తద్వారా రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ (ఇన్‌చార్జ్) డా. ఎస్. లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్ (ఇన్‌చార్జ్) డా. ఎం. దామోదారి బాయి, వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్స్) డా. కె. శ్రీదేవి, బీఎస్సీ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, టీఎస్ఎంఐడీసీ (టిఎస్ఎంఐడిసి) సివిల్ ఇంజనీర్ నరేష్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) వేణు, వైద్యులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తి రక్షణకు కార్మికులంతా పోరాటాలకు సిద్ధం కావాలి సైదగౌని వెంకట్ గౌడ్..

**- రామేశ్వరంపల్లిలో గీతన్న చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

ప్రజాదివాస్

కల్లుగీత వృత్తి రక్షణతో పాటు గీత కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం రామేశ్వరంపల్లిలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గీతన్న చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే గీతన్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో గీత కార్మిక సంఘం చేపట్టిన ఉద్యమాల వల్ల అనేక హక్కులు సాధించామని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గీత కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.



ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు నెలవారీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు తెలియజేయడమే ఈ చైతన్య యాత్ర ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నుంచి ప్రారంభమయ్యే ఈ బస్సు యాత్ర ఆగస్టు 12న ఉదయం 10 గంటలకు మాచారెడ్డికి చేరుకుంటుందని, అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీతో కామారెడ్డికి చేరుకుని బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఆ సభకు జిల్లాలోని గౌడ సంఘ సభ్యులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ గౌడ్, నాయకులు సత్య గౌడ్, రమేష్ గౌడ్, నర్స గౌడ్, చంద్ర గౌడ్, అంజా గౌడ్, రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

4

# విద్యార్థుల పోరాటానికి,రాహుల్ గాంధీ నాయకత్వానికి దక్కిన చారిత్రాత్మక విజయం

**- హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ప్రజాదివాస్
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపథ్యంలో హనుమకొండలో ఘనంగా 'విజయ్ మార్చ్' (విజయ యాత్ర).పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ క్యాండిల్ లైట్ మార్చ్.ఈ విజయం దేశ యువతకు, విద్యార్థులకు మరియు రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటానికి అంకితం.హనుమకొండ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో ఎఐసిసి జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా 'విజయ్ మార్చ్' (విజయ యాత్ర) నిర్వహించారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ భారీ క్యాండిల్ లైట్ మార్చ్, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయ్ మార్చ్ ను దేశవ్యాప్త విద్యార్థులకు, యువతకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. వారి ధైర్యం, పట్టుదల వల్లే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థుల పక్షాన నిలిచి నిరంతరం చేసిన పోరాటం, పడిన శ్రమ నేడు ఫలించాయని ఆయన కొనియాడారు. పార్లమెంట్ లోపలా, బయటా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ, విద్యార్థుల గొంతుకై పోరాడడం వల్లే చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగివచ్చి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఇది ముమ్మాటికీ రాహుల్ గాంధీ అలుపెరగని నాయకత్వానికి, దేశవ్యాప్త విద్యార్థుల ఆగ్రహానికి దక్కిన చారిత్రాత్మక నైతిక విజయమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి రాజీనామా చేసినప్పటికీ, విద్యార్థుల మిగిలిన పెండింగ్ డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలోటిపిసిసి మెంబర్ యివి శ్రీనివాస్ రావు, భట్టి శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఛైర్మన్ పింగిలి



వెంకట్రామ్ రెడ్డి,గ్రేన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి ప్రియాంక,గోదా దేవి,ఐ వై సి జాతీయ కార్యదర్శి శ్రీమతి సాగరిక రావు గారు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,టిపిసిసి కమిటీ మెంబర్లు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు,ఆర్ జి పి ఆర్ ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేవలం ఒక మంత్రి రాజీనామాతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేతులు దులుపుకోలేదని, పేపర్ లీకేజీల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రతీ విద్యార్థికి పూర్తి న్యాయం జరిగే వరకు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ శ్రేణులు వీధుల్లో పోరాడుతూనే ఉంటాయని హెచ్చరించారు.

# నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీధర్నా

**- విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి మున్సిపల్ చైర్మెన్ కృష్ణారెడ్డి**

ప్రజాదివాస్
ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణములో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో నీట్ విద్యార్థులకు మద్దతుగా పెద్దఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భముగా మున్సిపల్ చైర్మెన్ యస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల వేలాది మంది అమాయక విద్యార్థులు బలి అయ్యారు దీనికి నిరసనగా ఢిల్లీలో ఉద్యమము చేస్తున్న నీట్ విద్యార్థులపై పాశవికంగా లాఠీఛార్జ్ చేసి ఉద్యమాన్ని



అణచివేయాలని చూస్తున్నారు అన్నారు.ఢిల్లీలో నీట్ విద్యార్థుల తరుపున ధర్నా చేస్తున్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పైన కేంద్ర ప్రభుత్వం విచక్షణ రహితముగా లాఠీ ఛార్జ్ చేసింది తక్షణమే చనిపోయిన నీట్ విద్యార్థులకు ఒక్కరికి కోటి రూపాయల చొప్పున సహాయం అందించాలి తక్షణమే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి అని డిమాండు చేశారు ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ జిల్లా నాయకులు దాకూరి వెంకటేశం కౌన్సిలర్స్ కోశికె రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ పట్లోళ్ల ప్రవీణ్ కోరబోయిన నాగరాజు నాని,తుపాకుల సునీల్,గొల్ల శరత్ బాబు,కో ఆప్షన్ మెంబెర్స్ జీషాన్,ప్రవీణ్,ఆత్మ కమిటీ సభ్యుడు ఖలీద్,నాయకులు రాజిరెడ్డి,దాకూరి శ్రీనివాస్,చింతకుంట శివ,బేగారి అనిల్, సైలాన్,గొహేర్ అలీ,కొత్త శ్రీశైలం,ఆకుల నందు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,పృథ్వీరెడ్డి,చోటు,తేజగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఐక్య ఉద్యమ విజయమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**- సోమిడి శ్రీనివాస్**

ప్రజాదివాస్
దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య ప్రజా ఉద్యమాలే అత్యంత ప్రభావవంతమైన మార్గమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థుల ఐక్య ఉద్యమాల ఒత్తిడి ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో రైతులు సాగించిన చారిత్రాత్మక ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని వివాదాస్పద వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునేలా చేసినట్లే, నేడు విద్యార్థుల ఐక్య పోరాటం కూడా ప్రజా ఉద్యమాల శక్తిని దేశానికి చాటిచెప్పిందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సంఘటిత ప్రజా పోరాటాల ద్వారానే ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి తలొగ్గే పరిస్థితులు ఏర్పడతాయని వ్యాఖ్యానించారు. రైతాంగం కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమిస్తే రైతుల హక్కులను శాశ్వతంగా సాధించుకోవచ్చని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రైతు దుక్కి దున్నిన నాటి నుంచి పంట ఉత్పత్తి, నిల్వ, రవాణా, ప్రభుత్వ కొనుగోలు, గిట్టుబాటు ధరతో విక్రయం వరకు పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చట్టబద్ధంగా



స్వీకరించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాసంఘాలు ఉమ్మడి లక్ష్యంతో ఐక్యంగా పోరాడినప్పుడే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సోమిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా విద్యార్థులు సాగించిన నిరంతర ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన విజయం..

**- నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి..**



ప్రజాదివాస్
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల ఐక్యత, ఉద్యమ స్ఫూర్తి ముందు అధికార అహంకారం తలవంచాల్సి వచ్చిందన్నారు. వీధుల నుంచి ఢిల్లీ వరకు పోరాడిన ప్రతి విద్యార్థికి, ఉద్యమకారుడికి, అభినందనలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు.నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థుల డిమాండ్ కు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది.నీట్ విద్యార్థుల ఉద్యమానికి మొదటి నుంచే బీఆర్ఎస్ అండగా నిలిచిందని, నిన్న శుక్రవారం జరిగిన ధర్నాలో కూడా బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు.

# పిచ్చిమొక్కల రాజ్యం.. సీజనల్ వ్యాధుల భయం

ప్రజాదివాస్
ఆందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో పలు ఖాళీ స్థలాల్లో వర్షాల కారణంగా పిచ్చిమొక్కలు ఏపుగా



పెరిగాయని స్థానికులు తెలిపారు. దీనివల్ల దోమల బెడద పెరిగే అవకాశం ఉందని, పరిశుభ్రత విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యగా కాలనీల్లో పిచ్చిమొక్కల నివారణకు మందు పిచికారీ చేయించాలని, మోరీ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులు స్పందించి, వార్డులో పర్యటించి సమస్యను పరిశీలించి తగిన పారిశుద్ధ్య చర్యలు చేపడితే బాగుంటుందని కాలనీ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ తరపున త్వరితగతిన స్పందించి పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.


# పటాన్చెరులో నిర్మించినసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి.....

- సంతకాల సేకరణ ప్రారంభించిన సిపిఎం నేత కే రాజయ్య...
- రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలి...
- ప్రజల ప్రాణాలను కాపాడాలి...
- పరిశ్రమలు, జాతీయ రహదారిపై రోజు ప్రమాదాలే....




ప్రజాదివాస్
పటాన్చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని నేడు పటాన్చెరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన పటాన్చెరులో 300 కోట్ల రూపాయలతో సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది పరిశ్రమలు ఉన్న పటాన్చెరు పాశం మైలారం పారిశ్రామిక వాడలో దాదాపు రెండు లక్షల పైగా కార్మికుల సంఖ్య ఉన్నదని అన్నారు. అనునిత్యం ఇస్నాపూర్ పటాన్చెరు ఇతర ప్రాంతాలకు ఎంతో మంది జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తూ అనేకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. వైద్య సదుపాయం కోసం చందానగర్, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. జాతీయ రహదారి మీదుగా అనునిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. కార్మికుల ప్రయోజనం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంటనే ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. గత సంవత్సరం పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందిన విషయం అందరికి తెలిసినది. కానీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉంటే అనేక ప్రమాదాలను అరికట్టడానికి, కార్మికుల ప్రాణాలను కాపాడడానికి, అవకాశం ఉండేదని అన్నారు. కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పట్లో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది అని గుర్తు చేశారు. సంవత్సరం పూర్తయిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. హాస్పిటల్ ను ప్రారంభం చేసే విషయంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా పై చేయి సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ కారణంతో హాస్పెటల్ ప్రారంభానికి నోచుకోవడం లేదని అన్నారు. పటాన్చెరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరువు లోఅత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన పటాన్చెరువు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలనిడిమాండ్ చేశారు... లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి ఆందోళనను మరింత తీరుతానం చేసామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, సత్తిబాబు, ప్రదీప్, నిరంజన్, శివరాజ్, నర్సింగ్ రావు ఇతరులు పాల్గొన్నారు

## ‘రణబాలి’.. అడుగులు ఎటువైపు!




కథానాయకుడు విజయ్ దేవరకొండ.. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం ‘రణబాలి’. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ, ఇప్పుడిది ఆ తేదీకి రాకపోవచ్చనే సంకేతాలందుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమాని దసరా లేదా దీపావళి బరిలో దించేందుకు చిత్ర నిర్మాతలు ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చిరంజీవి ‘విశ్వంభర’ దసరాకి రానట్లయితే అక్టోబరు 16న దీన్ని తెరపైకి తీసుకురావాలని.. లేదంటే దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఇది 1854 - 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ - అతుల్ సంగీతమందిస్తున్నారు.

## సూపర్‌హిట్ ఫిల్మ్ ‘శంభో శివ శంభో’ రీ-రిలీజ్.. ట్రైలర్ చూశారా?




రవితేజ, శివ బాలాజీ, అల్లరి నరేశ్ కీలక పాత్రల్లో సముద్రఖని దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ డ్రామా ‘శంభో శివ శంభో’ . 2010లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. తమ స్నేహితుడి ప్రేమను గెలిపించడానికి ముగ్గురు స్నేహితులు ఎలాంటి సాహసం చేశారు? దాని వల్ల వారి జీవితాలు ఎలా మారాయి? చివరకు ప్రేమ గెలిచిందా? స్నేహం గెలిచిందా? అన్న అంశంతో సముద్రఖని దీన్ని తీర్చిదిద్దారు. అప్పట్లో ఓ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ మూవీ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 1న ‘శంభో శివ శంభో’ను ఎంపిక చేసిన థియేటర్స్‌లో రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విడుదలైన ట్రైలర్‌ను మీరూ చూసేయండి

## సినీ ప్రయాణానికి 17 ఏళ్లు.. ఎన్నో పాఠాలు నేర్చుకున్నా: శ్రుతి



బహుభాషా నటి, గాయని శ్రుతిహాసన్ భారతీయ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి 17 ఏళ్లు పూర్తయ్యాయి. 2009లో బాలీవుడ్ చిత్రం ‘లక్’తో ఆమె నటిగా తెరంగేట్రం చేశారు. అప్పటినుంచి హిందీ, తమిళ, తెలుగు భాషల్లో తనదైన ముద్ర వేశారు. నటనతో పాటు తనకిష్టమైన సంగీత రంగంలోనూ రాణిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తన సినీ ప్రయాణం గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిత్రపరిశ్రమ తనకు సాంకేతిక విషయాలతో పాటు, జీవిత పాఠాలను కూడా నేర్పిందని చెప్పారు. “ఈ ప్రయాణంలో నా గురించి నేను చాలా విషయాలు తెలుసుకున్నాను. నా వృత్తి, చుట్టూ ఉన్న మనుషులు ఎలా ఉంటారనేది అర్థమైంది. కొన్ని సినిమాలకు విజయాలు దక్కాయి. మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. ఈ క్రమంలో అందరం కలిసి ఎలా పనిచేయాలో నేర్చుకున్నాను. ఒకే పరిశ్రమకు, ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా.. విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ ముందుకెళ్లాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు చూశాను. చిత్ర పరిశ్రమ నుంచి నేను నేర్చుకున్న ఒక ముఖ్యమైన విషయమేంటంటే.. ఈ ప్రయాణం నన్ను మానసికంగా చాలా దృఢంగా మార్చింది. దీంతో నేను కష్టాలను తట్టుకుంటూ, మొండిగా తయారయ్యాను” అని పేర్కొన్నారు. ఇక, శ్రుతిహాసన్ సినీ కెరీర్‌లో ప్రముఖ కథానాయకుడు ధనుష్‌తో నటించిన తమిళ చిత్రం ‘3’ మూవీ )కి ప్రత్యేక స్థానం ఉంది. ఆ సినిమాలోని ‘కొలవెరి డి’ పాటకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. అందులో ‘జనని’ పాత్రలో శ్రుతిహాసన్ నటనకు ఎన్నో ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత ఆమె.. తెలుగులో ‘రేసుగుర్రం’, ‘శ్రీమంతుడు’, ‘క్రాక్’, ‘వీరసింహారెడ్డి’, ‘సలార్: పార్ట్ 1’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించి అగ్ర కథానాయికగా ఎదిగారు. ప్రస్తుతం మరిన్ని ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

## మళ్లీ సీరియల్స్‌లోకి అవికా.. ఆ పోస్ట్ అర్థమదేనా?



‘చిన్నారి పెళ్లికూతురు’ సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్ . బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత ఓటీటీల్లో, వెండితెరపై తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అయితే, ఈ భామ మళ్లీ టీవీ సీరియల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కెరీర్‌ను ఎక్కడైతే ప్రారంభించానో.. మళ్లీ అక్కడికే చేరుకుంటున్నట్లు అవికా గోర్ పరోక్షంగా వెల్లడించారు. ఈ మేరకు ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టారు. “ప్రయాణం మొదలుపెట్టిన చోటుకే మళ్లీ చేరుకోవడం ఎంతో అందమైన విషయం. దీని గురించి నేను ఎక్కువగా మాట్లాడను. మనం కొత్త దారుల్లో ప్రయాణించడాన్ని ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకుంటాం. కానీ, జీవితం అప్పుడప్పుడు మనల్ని మన మూలాల దగ్గరకు తీసుకెళుతుంది. అది వెనక్కి తగ్గినట్టు కాదు. ఒక కొత్త కోణంలో దాన్ని అర్థం చేసుకునేంతగా మనం ఎదిగామని అర్థం” అని ఆమె రాసుకొచ్చారు. ఇటీవల అవికా గోర్ ‘ఎస్‌జే స్టూడియోస్’ని సందర్శించారు. అప్పటినుంచే ఆమె కొత్త టీవీ ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నారన్న ప్రచారం మొదలైంది. దానికి తోడు తాజాగా ఆమె పోస్ట్ కూడా పెట్టడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.

## ‘వారణాసి’ పేరుపై వివాదం సుఖాంతం



అగ్ర దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ‘వారణాసి’ సినిమా పేరు హక్కులపై నెలకొన్న వివాదం సామరస్యంగా పరిష్కారమైంది. ‘వారణాసి’ పేరుని అంతకుముందే దర్శకుడు సుబ్బారెడ్డి తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలిలో రిజిస్టర్ చేసుకున్నారు. కానీ మహేశ్‌బాబు - రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమాకి అదే పేరుని ఖరారు చేశారు. చలన చిత్ర వాణిజ్య మండలి నిబంధనల ప్రకారం అప్పటికే ఒకరిపై రిజిస్ట్రేషన్ అయిన పేరుని, మరో సినిమాకి ఖరారు చేయడం కుదరదు. అయితే ఆ పేరుపై హక్కులు తనకే ఉన్నప్పటికీ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మహేశ్‌బాబు - రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రానికి అప్పగిస్తున్నట్టుగా తెలిపారు సుబ్బారెడ్డి. తన అభిమాన కథానాయకుడు మహేశ్‌బాబు, దర్శకుడు రాజమౌళి, నిర్మాత కేఎల్ నారాయణ కలిసి చేస్తున్న భారీ చిత్రానికి పేరు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. తెలుగు దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్ సమక్షంలో ‘వారణాసి’ సినిమా పేరుకు సంబంధించిన పత్రాల్ని నిర్మాత కె.ఎల్.నారాయణకు ఇటీవల అందజేశారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న చిత్రం కోసం పేరు ఇస్తే పరిశ్రమకు మంచి సందేశం వెళుతుందని వివరించగా, సుబ్బారెడ్డి వెంటనే అంగీకరించారని, ఆయన నిర్ణయం పరిశ్రమలో పరస్పర సహకారానికి సూచికగా నిలుస్తుందని వీరశంకర్, టి.ప్రసన్నకుమార్ అభిప్రాయపడ్డారు. ఎస్.ఎస్.కార్తికేయతో కలిసి కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న ‘వారణాసి’ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ‘రామాయణ’.. ప్రతీది ఓ సవాలే: యశ్






దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం ‘రామాయణ’ గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్-కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు.“రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది. ఈ సినిమా ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టాం. మేకప్ నుంచి లుక్స్ వరకూ సాంకేతికంగా ఇది ఎంతో సవాలుతో కూడుకున్న పని. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం” అని యశ్ అన్నారు.ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది. త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాత తెలిపారు.